బిఆర్ఎస్ అభ్యర్థిగా చింత ప్రభాకర్ నామినేషన్ దాఖలు

-సంగారెడ్డి ప్రజలు
ఆశీర్వదిస్తే
సేవకుడిగా
పని చేస్తా

-చింత ప్రభాకర్



6లో




# మనం మెదక్
సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం | 10 | నవంబర్ | 2023 | పేజీలు : 8


# గజ్వేల్‌లో కేసీఆర్ నామినేషన్

ప్రత్యేక హెలికాప్టర్‌లో గజ్వేల్‌కు

హెలిప్యాడ్ నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు ప్రచారం రథంపై ర్యాలీ



గజ్వేల్/జగదేవ్‌పూర్, నవంబర్ 09, మనం న్యూస్‌: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా గురువారంనాడు నామినేషన్ వేశారు. గజ్వేల్‌లో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీయే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్న సెంటిమెంటును నిజం చేస్తూ కేసీఆర్ గత రెండు పర్యాయాలు గజ్వేల్ నుండి పోటీ చేసి గెలుపొందగా బిఆర్ఎస్ ప్రభుత్వం రెండుమార్లు ఏర్పాటైంది. మూడోసారి అధికారమే లక్ష్యంగా గజ్వేల్‌లో మరోమారు కేసీఆర్ నామినేషన్ దాఖలు చేశారు. గజ్వేల్‌తోపాటు కామారెడ్డిలోనూ నామినేషన్ వేయాల్సి ఉండడంతో ప్రత్యేక హెలికాప్టర్‌లో గజ్వేల్ చేరుకున్న కేసీఆర్‌కు మిగతా 2లో..




## మోసపోతే గోసపడుతారు

- కేసీఆర్‌కు దుబ్బాక అంటే ఎంతో ప్రేమ
- ప్రభాకరన్నకు మనమంతా అండగా ఉండాలి
- బీజేపి, కాంగ్రెస్‌లతో ఒరిగేదేమీ లేదు
- ఈనెల 26న దుబ్బాకకు కేసీఆర్
- నామినేషన్ వేసిన దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి
- హాజరైన మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ అభ్యర్థి హరీష్‌రావు

దుబ్బాక/దుబ్బాకటౌన్, నవంబర్ 09, మనం న్యూస్‌: మధ్యలో వచ్చి మాయ మాటలు చెప్పి దుబ్బాక ప్రజలను మోసం చేసిన రఘునందన్‌రావు మాటలు వింటే మరోసారి దుబ్బాక ప్రజలు మోసపోతారని, మరోసారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ అభ్యర్థి హరీష్‌రావు మిగతా 2లో..



## సిద్దిపేట నా కుటుంబం

సిద్దిపేట, నవంబర్ 09, మనం న్యూస్ ప్రతినిధిః ఒక వైపు ప్రభుత్వ బాధ్యతలు, మరో వైపు పార్టీ కార్యకలాపాల్లో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ సిద్దిపేటను ఎప్పుడూ మరువలే. సిద్దిపేట ప్రజలు నా కుటుంబ సభ్యులు. ఇక్కడి ప్రజలతో నాకున్నది ఆత్మీయ అనుబంధమంటూ రాష్ట్ర వైద్యారోగ్య శాఖమంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ అభ్యర్థి తన్నీరు హరీష్‌రావు అన్నారు. రేపైతే ఎన్నికలు ఉంటే ఎలా పని చేస్తారో నేను ఐదేళ్ల పాటు రోజుకు 18 గంటలు కష్టపడుతున్నా, ప్రజా మిగతా 2లో..

- ఐదేళ్లు రోజుకు 18 గంటలు మీ కోసమే
- ముచ్చటగా మూడోసారి ప్రభుత్వం మనదే
- సెన్సేషన్ కోసం కేసీఆర్‌పై మాటలు
- తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుంది
- ప్రజాస్వామ్య పరిరక్షకులు సిద్దిపేట ప్రజలు
- విపక్షాలకు ఓటేస్తే పదేళ్లు వెనక్కి
- రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

# సిద్ధిపేట నా కుటుంబం

మొదటి పేజీ తరువాయి..

సంక్షేమం కోసం కోసం పని చేస్తున్న విషయం మీకు తెలియంది కాదన్నారు. కేసీఆర్ ఆశీస్సులతో నిర్ణయం కోసం మీముందు నిలబడ్డ ప్రతీసారి అద్భుత విజయం అందించారు. ఏడోసారి అభివృద్ధి పరీక్ష రాసి మీ మార్కుల కోసం నిలబడ్డా... భగవంతుని ఆశీస్సులు, ప్రజల దీవెనలతో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమనే నమ్మకం ఉంది. సిద్దిపేట బిఆర్ఎస్ అభ్యర్థిగా స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి గురువారం నాడు హరీష్‌రావు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మీరంతా గర్వించే విధంగా కోరిన పనులే కాదు, ఎక్కడ ఏ అభివృద్ధి ఉన్నా సిద్దిపేటలో ఉండాలని ప్రయత్నం చేశా. ఒకనాడు





ఆత్మహత్యలు, ఆకలి కేకలతో విలవిలలాడిన తెలంగాణ నేడు రెండు పంటలతో సుభిక్షంగా వర్ధిల్లుతోంది. ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులను తీసుకువచ్చి పరిశ్రమలను నెలకొల్పి 24 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. ఐటి రంగంలో ఆరు లక్షలు, ప్రభుత్వ రంగంలో 1.80 లక్షలు భర్తీ చేశామన్నారు. తెలంగాణ తెచ్చిన తండ్రిలాంటి నాయకుడు కేసీఆర్‌పై కొంతమంది ఇష్టం వచ్చినట్లు సెన్సేషన్ కోసం, సోషల్ మీడియా బ్రేకింగ్‌ల కోసం మాట్లాడుతున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. తెలంగాణ కోరుకుంటుంది బూతు మాట్లాడే నాయకులను కాదు, భవిష్యత్తు తీర్చిదిద్దే నాయకులను అన్నారు. పసిపాప తల్లి చేతుల్లో ఎంత భద్రంగా ఉంటుందో, కేసీఆర్ చేతుల్లో రాష్ట్రం సుభిక్షమన్నారు. విపక్షాల మాటలు నమ్మితే మళ్లీ



మొదటికే మోసం వస్తుందని, పదేళ్ల వెనక్కి వెళ్తామన్నారు. 24 గంటలు కరెంటు ఇస్తున్న చోటుకొచ్చి ఐదు గంటల కరెంటు ఇస్తామన్న కాంగ్రెస్‌కు ఓటు ఎలా వేస్తామన్నారు. సిద్దిపేట ప్రజలు ప్రజాస్వామ్య పరిరక్షకులు, అభివృద్ధికాముకులు... సిద్దిపేటలో మీ కోసం పని చేసిన... మంచి మనసుతో ఆశీర్వదించండి అని కోరారు.

### సర్వమత ప్రార్థనలు

బిఆర్ఎస్ అభ్యర్థిగా ఏడోసారి నామినేషన్ దాఖలు చేసిన హరీష్‌రావు అంతకుముందు సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. మోహిన్‌పురలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మొద టగా పూజలు చేసి అనంతరం ఇక్బాల్ మినార్ వద్ద ఉన్న ఈద్గాలో, అక్కడి నుండి సిఎస్ఐ చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు.

### భారీగా హాజరైన నాయకగణం

హరీష్‌రావు నామినేషన్ దాఖలుకు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఔర్ ఏక్ దక్కా దేడ్ లాఖ్ పక్కా అంటూ పెద్ద ఎత్తున నినదిస్తూ ముందస్తు శుభాకాంక్షలంటూ హరీష్‌రావును అభిమానంతో ముంచెత్తారు. హరీష్‌రావు సైతం ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ మీ ముందు మరోసారి ఉన్నా.. దీవించండి అంటూ ముందుకు వెళ్లారు.



## గజ్వేల్‌లో కేసీఆర్ నామినేషన్




మొదటి పేజీ తరువాయి..

పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుండి ఐఓసి కార్యాలయం వరకు ప్రచార రథంపై కేసీఆర్ నామినేషన్ దాఖలు సందర్భంగా హాజరైన ప్రజలకు, నాయకులకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. పలువురు మహిళలు కేసీఆర్‌కు తిలకం దిద్దగా స్థానికులతో కాసేపు ముచ్చటించారు.



# మోసపోతే గోసపడుతారు

మొదటి పేజీ తరువాయి..

అన్నారు. గత కొద్ది రోజుల క్రితం కత్తిపోటుకు గురైన దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గురువారం నామినేషన్ వేసేందుకు హై దరాబాద్ నుండి ఆంబులె న్స్‌లో దుబ్బాకకు చేరుకోగా మంత్రి హరీష్‌రావు హాజరై ప్రభాకర్‌రెడ్డి వెంట నిలిచారు. అనంతరం ఇరువురు కలిసి దుబ్బాక రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రోడ్ షోలో మంత్రి హరీష్‌రావు పాల్గొని బిఆర్ఎస్ కార్యకర్తల్లో ఉత్తేజం నింపుతూ, కొత్త ప్రభాకర్‌రెడ్డి లేనప్పటికీ వారిలో ధైర్యం నింపారు. ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త ఒక ప్రభాకర్‌రెడ్డిగా మారి నేడు బిఆర్ఎస్ ప్రవేశపెట్టి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి అర్థమయ్యే విధంగా వివరించాలని సూచించారు. నేడు నామినేషన్ దాఖలుకే ప్రభాకర్‌రెడ్డికి మద్ధతుగా హాజరైన ప్రజలను చూస్తుంటే దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డి విజయ ప్రభంజనం ఖాయమైందన్నారు. కొంతమంది కుట్ర వల్ల ప్రభాకరన్న కత్తిపోటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని. ఈ సమయంలో మనమంతా కొత్త ప్రభాకర్‌రెడ్డికి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చీమకు కూడా హాని చేయనటువంటి ప్రభాకర్‌రెడ్డి పట్ల పలువురు కుట్రతో దాడి చేయించడం చాలా బాధాకరమని, దీన్ని మనమంతా ఈ ఎన్నికల్లో ఓటుతో తిప్పి కొట్టాలన్నారు. సాటి నాయకుడికి ఇంతటి ప్రమాదమెదురైనా కొంతమంది ప్రతిపక్ష నాయకులు కనీస మానవత్వం చాటకుండా ఇష్టమున్నట్లు మాట్లాడడం సిగ్గుచేటని, వారికి ప్రజలే ఈసారి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. దుబ్బాక ప్రజలంటే సీఎం కేసీఆర్‌కు ఎంతో ఇష్టమని, కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలిచిన తర్వాత దుబ్బాక నియోకజవర్గ అభివృద్ధికి అవసరమయ్యే





నిధులను సీఎం కేసీఆర్ స్వయంగా వచ్చి ప్రకటిస్తారన్నారు. గత ఎన్నికల్లో దుబ్బాకకు రైలు, టెక్స్‌టైల్ పార్కు, రైతులకు ఎడ్లు, రెవెన్యూ ఆఫీస్ వంటి హామీలు ఇచ్చిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు హామీలు ఏమయ్యాయని, ఆయన మాయమాటలు విని ప్రజలు మరోసారి మోసపోవద్దని సూచించారు. మరో వైపు కాంగ్రెస్ పార్టీ నాయకులు గల్లీలో లేరు, ఢిల్లీలో లేరు కానీ వారి మాటలు మాత్రం కోటలు దాటుతున్నాయన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎరువుల కోసం పోలీస్ స్టేషన్‌ల ముందు చెప్పులు వరుసలో పెట్టి నిలబడిన రోజులు గుర్తున్నాయని, కానీ నేడు బిఆర్ఎస్ హయాంలో రైతులు స్వేచ్ఛగా తమకు నచ్చిన సమయంలో ఎరువులను సబ్సిడీ ద్వారా పొందే అవకాశం కలిగిందన్నారు. కేంద్రంలోనీ బీజేపి ప్రభుత్వం గ్యాస్‌తోపాటు నిత్యావసరాల ధరలు పెంచి ప్రజలపై భారం మోపిందని, దీన్ని గమనించిన కేసీఆర్ వచ్చే ఎన్నికల అనంతరం అధికారంలోకి రాగానే రూ. 400లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నారని, ప్రతి రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం, పింఛన్‌ను రూ. 5 వేలకు విడతల వారీగా పెంచడమే కాకుండా, అర్హులైన వారందరికీ రూ. 5 లక్షల బీమా ఇవ్వబోతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపి ఏనాడో అడుగంటిందని, ఈ ఎన్నికల్లో ఒకటి, రెండు సీట్లు మినహాయించి ఎక్కువ సీట్లు సాధించని వారు ఏం అభివృద్ధి చేస్తారని ఎద్దేవా చేశారు. ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త, నాయకుడు ఒక ప్రభాకర్‌రెడ్డి అయి ఇంటింటికి బిఆర్ఎస్ మేనిఫెస్టోను తీసుకువెళ్లాలని, కేపీఆర్ గెలుపు అనంతరం దుబ్బాకను రెవెన్యూ డివిజన్ చేసే బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కొత్త ప్రభాకర్‌రెడ్డికి అండగా, దుబ్బాక ప్రజల కోసం సీఎం కేసీఆర్ ఈనెల 26న దుబ్బాక రానున్నారని, ఆనాడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి తాళాలు వేసి సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపినిచ్చి కదిలారు.

# ప్రతిపక్షాల మాయమాటలు ప్రజలు నమ్మరు

## -బిఆర్ఎస్‌లో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం -మంత్రి హరీష్‌రావు



మిరుదొడ్డి, నవంబర్ 09, మనం న్యూస్‌: ప్రతిపక్ష నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మంత్రి హరీష్‌రావు అన్నారు. గురువారం అక్బర్‌పేటభూంపల్లి మండల కేంద్రంలో ఖాజీపూర్, భూంపల్లి, వీరారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన సుమారు 200 మంది యూత్ సభ్యులు బిఆర్ఎస్‌లో చేరడంతో పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల్లో సముచిత స్థానం కల్పించకపోవడంతో పార్టీలపై వ్యతిరేకత పెరిగి బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి యువత పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. బీజేపి, కాంగ్రెస్ నాయకుల మాయమాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యం లో తెలంగాణ రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. దుబ్బాక నియోజ కవర్గ రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కంకణబద్ధుడై కూడవెల్లి వాగును జీవనదిలా ప్రవహించేలా ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం జరిగిందని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ పని చేస్తుందన్నారు.

కావున దుబ్బాక నియోజకవర్గ ప్రజలు ఆలోచించి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే మరింత అభివృద్ధిపరుచుకోవచ్చ న్నారు. చేరిన వారిలో భానురెడ్డి, తిరుపతిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, మహేందర్‌రెడ్డి, నిఖిల్‌రెడ్డి, సందీప్, శ్రావణ్, మధుసూదన్, అఖిల్, రమేష్, మహేందర్, బాలకృష్ణ, భూపతి, తేజ, శేఖర్‌తోపాటుతోపాటు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పంజాల కవిత శ్రీనివాస్‌గౌడ్, నాయకులు వెంకట్‌రెడ్డి, బాలమల్లేశం గౌడ్, బాలకృష్ణ, లింగాల వెంకట్‌రెడ్డి, పర్శరాములు, చిరంజీవి తదితరులు ఉన్నారు.



## టిడిపి నుండి కాంగ్రెస్‌లోకి పలువురి చేరిక

### టిడిపికి మండల అధ్యక్షులు రాములుచారి రాజీనామా



కొమురవెల్లి, నవంబర్ 09, మనం న్యూస్‌: కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన టిడిపి పార్టీ మండల అధ్యక్షులు పబ్బోజు రాములు చారి టిడిపి పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండా కప్పుకున్నారు. ఈసం దర్భంగా రాములు చారి మాట్లాడుతూ టిడిపిలో గత 20 సంవత్సరాల నుండి ఉమ్మడి చేర్యాల మండల అధ్యక్షులుగా కొనసాగానని, పార్టీకి ఇంత వరకు ఎన్నో సేవలు చేశానన్నా. మండలంలో ఎంతో మంది టిడిపి నాయ కులు, కార్యకర్తలు పార్టీ నుండి ఆయా పార్టీల్లో చేరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని, పార్టీ ద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం కలుగుతున్నందున కమ్మూరి ప్రతాప్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పరమేశ్వర్, చేర్యాల మార్కెట్ మాజీ ఛైర్మన్ ఆగంరెడ్డి, ఉడుముల బాల్‌రెడ్డి, ఉడుముల భాస్కర్‌రెడ్డి, కొమ్ము నరసింహారావు, మైనార్టీ నాయకులు ఎం.డి. జహీరుద్దీన్, ఆముద్యా దుర్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పోతుగంటి రవి, సార్వ లింగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## తోట సతీష్‌కు జాతీయ యోగ పురస్కారం

సిద్దిపేట రూరల్, నవంబర్ 09, మనం న్యూస్‌: సిద్దిపేటకు చెందిన యోగ గురువు, తెలంగాణ రాష్ట్ర యోగ అధ్యయన పరిషత్ సభ్యులు, టివైఎస్ఏ జాయింట్ సెక్రటరీ తోట సతీష్ ఉత్తమ జాతీయ యోగ టెక్నికల్ అఫీషియల్ పురస్కారాన్ని అందుకున్నారు. గోవాలో జరుగుతున్న 37వ జాతీయ క్రీడోత్సవంలో ఈ పురస్కారాన్ని భారత యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ జయదీప్ ఆర్య చేతుల మీదుగా గురువారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా యోగా విద్యకు చక్కటిప ప్రాధాన్యత లభిస్తుందని, భవిష్యత్తులో ఏషియన్ గేమ్స్, ఒలంపిక్ గేమ్స్‌లో కూడా యోగాను చేర్చడానికి ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. యోగ వల్ల మానసిక, శారీరక ఆరోగ్యంతోపాటు విద్య ప్రవేశాల్లో, ఉద్యోగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు పొందే అవకాశం ఉంటుందన్నారు. ఖేలో ఇండియా, నేషనల్ గేమ్స్ తదితర జాతీయ స్థాయి క్రీడా పోటీలకు సతీష్ టెక్నికల్ అఫీషియల్‌గా వ్యవహరిస్తున్నారన్నారు. ఆయన ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం పొందడం పట్ల తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి. శ్రీధర్‌రావు, ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్, ఉపాధ్యక్షులు రామచంద్రరావు, జాయింట్ సెక్రటరీ రాంరెడ్డి, జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, గౌరవఅధ్యక్షులు కొమురవెల్లి అంజయ్య, యోగా అసోసియేషన్ సభ్యులు విక్రంరెడ్డి, చిప్ప ప్రభాకర్, రాజమల్లయ్య, రాజ్‌కుమార్, లింగమూర్తి, గంగాపురం శ్రీనివాస్‌తోపాటు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ మెదక్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ నామినేషన్



మెదక్/పాపన్నపేట, నవంబర్ 09, మనం న్యూస్‌: కాంగ్రెస్ పార్టీ మెదక్ నియోజకవర్గ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు గురువారం మెదక్ ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి అంబదాస్ రాజేశ్వర్‌కు నామినేషన్ పత్రాలను సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెదక్ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ఆయన వెంట కిసాన్ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మెదక్ పట్టణ మాజీ కౌన్సిలర్ కొండన్ సురేందర్ గౌడ్, హాఫీజ్ మొల్సాబ్, సత్యదాస్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

### బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బిఆర్ఎస్ కృషి

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్‌రెడ్డి



మిరుదొడ్డి, నవంబర్ 09, మనం న్యూస్‌: నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని రాష్ట్ర నాయకులు తోట కమలాకర్‌రెడ్డి అన్నారు. గురువారం బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి దుబ్బాకలో నామినేషన్ వేస్తున్న సందర్భంగా మిరుదొడ్డి మండల కేంద్రంతోపాటు మిరుదొడ్డి మండల పరిధి లోని అల్వాల, అందె, చెప్యాల, అల్వాలతోపాటు ఆయా గ్రా మాల బిఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీతో దుబ్బాకకు బయల్దేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతిపక్ష పార్టీల నాయకులు వారి రాజకీయ లబ్ది కోసమే ప్రజల్లో తిరుగుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ రోజు ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు అదే స్ఫూర్తితో నవంబర్ 30 వరకు పని చేస్తూ కార్యకర్తలు పని చేసి ప్రజలు ఓటు వేసేలా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు ధర్మారం బాబు, పిఏసిఎస్ ఛైర్మన్ లింగాల రాజలింగారెడ్డి, ఏఎంసి మాజీ ఛైర్మన్ సత్యనారాయణ, జిల్లా నాయకులు లింగం, నాయకులు సోమేశ్వర్‌రెడ్డి, కిష్టయ్య, హైమద్, దిలీప్‌రెడ్డి, నితిన్, కుమార్, సాయి, రమేష్, స్వామి, సత్తయ్య, నర్సింలు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ ఉనికి కోసమే ప్రతిపక్ష నాయకుల పోటీలు

### ఆత్మ కమిటీ ఛైర్మన్ భాస్కరాచారి



మిరుదొడ్డి, నవంబర్ 09, మనం న్యూస్‌: రాజకీయంలో ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రతిపక్ష నాయకులు పోటీ చేస్తున్నారని ఆత్మ కమిటీ ఛైర్మన్ భాస్కరాచారి అన్నారు. గురువారం మిరుదొడ్డి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల నాయకులు చెప్పే మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కేవలం వారి రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే బీజేపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు గ్రామాల్లో తిరుగుతున్నారన్నారు. బిఆర్ఎస్‌పై విమర్శలు చేయడం కాంగ్రెస్, బీజేపి పార్టీలకు తగదన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## బీజేపి మెదక్ అభ్యర్థిగా పంజా విజయ్ నామినేషన్



మెదక్/పాపన్నపేట, నవంబర్ 09, మనం న్యూస్‌: భారతీయ జనతా పార్టీ మెదక్ నియోజకవర్గ అభ్యర్థిగా పంజా విజయ్ కుమార్ గురువారం మెదక్ ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి అంబదాస్ రాజేశ్వర్‌కు నామినేషన్ పత్రాలు సమర్పించారు. దేశవ్యాప్తంగా ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు బీజేపిని గెలిపిస్తాయన్నారు. ఆయన వెంట బీజేపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్, మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపితోనే అభివృద్ధి సాధ్యం

## ఎన్నికల ప్రచారంలో బిజేపి అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి

సిద్దిపేట, నవంబర్ 09, మనం న్యూస్ ప్రతినిధిః భారతీయ జనతా పార్టీ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపి సిద్దిపేట ఎమ్మెల్యే అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేటలో ఆయన ప్రచారం ప్రారంభించారు. ఉదయం డిగ్రీ కళాశాల మైదానంలో మార్నింగ్ వాకర్స్‌ను కలిసి బీజేపికి ఓటు వేయాలని కోరారు. అనంతరం పట్టణంలోని ప్రశాంత్ నగర్, బీడి కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఈసారి మార్పు ఖాయమని, కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. బీజేపికి ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, సిద్దిపేట ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. ప్రజల దీవెనలతో తాను గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సిద్దిపేట అభివృద్ధి జరిగిందన్నారు. ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి తనను గెలిపించాలని శ్రీకాంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షులు పత్రి శ్రీనివాస్ యాదవ్, కోడూరి నరేష్, చెంది సత్యనారాయణ, గోనె



మార్కండేయులు, అంబటిపల్లి శ్రీనివాస్ యాదన్‌రావు, దాబ నరేష్, పద్మలక్ష్మి, విజయ తదితరులు పాల్గొన్నారు.






## జనగామ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

### జనగామ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నామినేషన్ దాఖలు




చేర్యాల, నవంబర్ 09, మనం న్యూస్ః కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజలు తనను గెలిపిస్తే జనగామ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. జనగామ కాంగ్రెస్ అభ్యర్థి ప్రతాప్‌రెడ్డి గురువారం స్థానిక రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను నిజాయితీగా నియోజకవర్గ అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేస్తానని, ఈ ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు పాటుపడుతానన్నారు. డబ్బులు కుమ్మరించి గెలవాలని ప్రయత్నిస్తే అది కుదరదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని, తప్పకుండా కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని ఆయన ప్రజలను విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసారని, కేసీఆర్ పాలనలో అవినీతి అక్రమాలు జరిగాయన్నారు. నిజమైన దీపావళి వచ్చే నెల 3వ తేదీ తర్వాత రాష్ట్ర ప్రజలకు వస్తుందని కొమ్మూరి అన్నారు. వారి వెంట సిపిఐ మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి, కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే గొర్ల సిద్ధయ్య, మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విభాగాలను పరిశీలించిన అబ్జర్వర్లు



సిద్దిపేట, నవంబర్ 09, మనం న్యూస్ ప్రతినిధిః రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికల్లో భాగంగా దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్ మన్మోహన్ ప్రసాద్, వెంకటేష్‌బాబు, హుస్నాబాద్, సిద్దిపేట నియోజకవర్గాల ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్లు వేరువేరుగా జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో కలిసి కలెక్టర్ కార్యాలయంలో మీడియా సెంటర్, ఎస్ఎస్‌టి టీమ్ వెబ్‌కాస్టింగ్, ఎస్ఓ వాహనాల జిపిఎస్ ట్రాకింగ్, సీ విజిల్ మానిటరింగ్, 1950 కాల్ సెంటర్ తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ మీడియా సెంటర్‌లో ఎంసిఎంసి ద్వారా పెయిడ్ న్యూస్ గుర్తింపుపై ఫోకస్ పెట్టాలని, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో అడ్వటైజ్‌మెంట్ ప్రీ సర్టిఫికేషన్ పూర్తిస్థాయిలో జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ, కన్వీనర్ రవి కుమార్, ఈడియం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.







## బిఎస్‌పి అభ్యర్థిగా చక్రధర్‌గౌడ్ నామినేషన్



సిద్దిపేట రూరల్, నవంబర్ 09, మనం న్యూస్ః సామాజిక సేవలో ముందుండి ఆత్మహత్య చేసుకున్న ప్రతి పేద రైతు కుటుంబానికి ఆర్థికసాయం అందించి చేయూతనందించిన చక్రధర్‌గౌడ్ బిఎస్‌పి పార్టీ తరుపున సిద్దిపేట అభ్యర్థిగా నామినేషన్ వేశారు. బీజేపి పార్టీ నుండి ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడ్డ చక్రధర్‌గౌడ్ బిజేపి పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుల ఆదేశా మేరకు రాష్ట్ర కార్యదర్శులు యాదగిరి, జక్కుల వెంకట్, జిల్లా అద్యక్షులు మోహన్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి బి ఫామ్ అందించారు. బిఎస్‌పి పార్టీ గెలుపే లక్ష్యంగా సిద్దిపేట నియోజకవర్గ అభ్యర్థిగా చక్రధర్ గౌడ్ నామినేషన్ వేశారు.

## నేడు గజ్వేల్‌కు కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

### -కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డి నామినేషన్‌కు హాజరు

### -భారీ జన సమీకరణకు కాంగ్రెస్ ప్లాన్



గజ్వేల్/జగదేవ్‌పూర్, నవంబర్ 09, మనం న్యూస్ః గజ్వేల్ కేంద్రంగా రసవత్తర రాజకీయం కొనసాగుతోంది. గజ్వేల్ సెంటిమెంట్‌ను ప్రతి పార్టీ తమకు అనుకూలంగా మార్చుకునేందుకు వ్యూహప్రతివ్యూహాలను అత్యంత పకడ్బందీగా అమలు చేస్తున్నాయి. గజ్వేల్‌లో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీదే అధికారం అన్న సెంటిమెంట్ బలంగా ఉండడంతో అన్ని పార్టీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఇప్పటికే బిఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కేసీఆర్, బిజేపి అభ్యర్థిగా ఈటల రాజేందర్ నామినేషన్ వేయడంతో శుక్రవారం రోజు ఉదయం కాంగ్రెస్ అభ్యర్థిగా తూముకుంట నర్సారెడ్డి నామినేషన్ వేయనున్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న గజ్వేల్‌ను మరోమారు కాంగ్రెస్‌కు అడ్డాగా మార్చేందుకు నర్సారెడ్డికి టికెట్ కేటాయించారు. కేసీఆర్, ఈటల రాజేందర్‌ల ప్రచారాన్ని ధీటుగా ఎదుర్కోవడంతోపాటు ఎలాగైనా గెలవాలన్న లక్ష్యంతో పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి స్వయంగా రంగంలోకి దిగనున్నారు. నేడు జరిగే నామినేషన్ కార్యక్రమంతోనే కాంగ్రెస్ సత్తా తగ్గలేదని, ఎగరబోయేది కాంగ్రెస్ జెండాయేనని సంకేతమివ్వనున్నారు. గతంలో గజ్వేల్ కేంద్రంగా జరిగిన కాంగ్రెస్ సభ సూపర్ సక్సెస్ కావడంతో మరోమారు రేవంత్‌రెడ్డి హాజరయ్యే కార్యక్రమానికి భారీ జనసమీకరణ చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధమవుతున్నారు.

## మెదక్ గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

### మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌడ్



నిజాంపేట, నవంబర్ 09, మనం న్యూస్ః అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించి మెదక్ గడ్డపై జెండా ఎగ రేయడం ఖాయమని నిజాంపేట కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ గౌస్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఆయన మా ట్లాడుతూ పుట్టబోయే శిశువు నుండి వృ ద్ధాప్యంలోని వారి వరకు సీఎం కేసీఆర్ పథకాలు ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మెదక్ అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఎంతో మందికి తమ సొంత డబ్బులతో కష్టసుఖాల్లో ఆర్థిక సాయం అందిందించిదన్నారు. కేసీఆర్ పథకం అందని ఇల్లు లేదని, సార్వత్రిక ఎన్నికల్లో మూడవసారి విజయం సాధించేది బిఆర్ఎస్ పార్టీయే అన్నారు. ముఖ్యంగా అక్కా... అంటే నేనున్నానంటూ ప్రతినిత్యం అభివృద్ధి కోరుకునే పద్మా దేవేందర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు.

# కాకతీయ పాఠశాలలో నమూనా ఎన్నికలు

## ఎన్నికల పట్ల విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన

సిద్దిపేట అర్బన్, నవంబర్ 09, మనం న్యూస్ః ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఓటు వజ్రాయుధంగా సద్వినియోగం చేసుకొని సరైన నాయకున్ని ఎన్నుకునే విధానం విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే అలవాటు చేయడం ద్వారా భవిష్యత్తులో భావితరాలకు ఓటును ఎలా వినియోగించుకోవాలో తెలిసి వస్తుందని కాకతీయ టెక్నో స్కూల్ కరస్పాండెంట్, ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి అన్నారు. గురువారం రోజున స్థానిక కాకతీయ టెక్నో పాఠశాలలో 2023 జనరల్ ఎన్నికల నేపథ్యంలో విద్యార్థులకు ఎన్నికలపట్ల అవగాహన కల్పించేందుకు నమూనా పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 30 మంది విద్యార్థులు ఎన్నికల్లో పోటీ చేయగా, కొంతమంది మిలిటరీ వేషధారణలో సెక్యూరిటీగా నిలిచారు. అనంతరం విద్యార్థులు వారి ఓటును సేవచ్ఛాయుత వాతావరణంలో స్వేచ్ఛగా వినియోగించుకున్నారు. ఈసందర్భంగా ట్రస్మా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి మాట్లాడుతూ సామాజిక బాధ్యతలను విద్యార్థులకు చిన్ననాటి నుండే అలవాటు చేయడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులను అభినందిస్తున్నానన్నారు. సమాజంలోని ప్రతి అంశం పట్ల విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం కల్పించడం ద్వారా వారి సమాజం పట్ల



బాధ్యత పెరుగుతుందన్నారు. అనంతరం ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.









# సిద్దిపేటలో రంజీ పోటీల నిర్వహణ

## హెచ్‌సిఏ ప్రెసిడెంట్ జగన్‌మోహన్‌రావు

సిద్దిపేట రూరల్, నవంబర్ 09, మనం న్యూస్ః సిద్దిపేటలో నూతనంగా నిర్మించిన స్టేడియం అన్ని వసతులతో రంజీ క్రికెట్ పోటీలు నిర్వహించుకునేందుకు వీలుగా ఉందని హెచ్‌సిఏ ప్రెసిడెంట్ జగన్‌మోహన్‌రావు అన్నారు. గురువారం సిద్దిపేట క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున్‌తో కలిసి సిద్దిపేట స్టేడియంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేడియంతో తనకు చాలా అనుబంధం ఉందని, మంత్రి హరీష్‌రావు ముందు చూపుతో స్టేడియంలో అన్ని వసతులు కల్పించాడని, రంజీ క్రికెట్ పోటీల నిర్వహణకు శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. సిద్దిపేటలో శిక్షణ పొందిన క్రీడాకారులు అఫ్రిది, అబాద్‌లు రంజీ క్రికెట్ మ్యాచ్ స్థాయిలో ఆడడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో సెలబ్రిటీ మ్యాచ్‌లు స్టేడియంలో జరిగేలా చూస్తానన్నారు. ప్రస్తుతం బోర్డింగ్ మిషన్‌ను తక్షణం సిద్దిపేటకు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ మహేష్, మజీద్, బాబు అబ్దుల్ , శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహనాల తనిఖీ

## రూ.1, 14, 050లు సీజ్



నిజాంపేట, నవంబర్ 09, మనం న్యూస్ః ఎన్నికల నేపథ్యంలో అధికారులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేస్తున్నారు. మండల కేంద్రంలోని నస్కల్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద వాహనాలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. తనిఖీల్లో భాగంగా గురువారం ఎలాంటి ఆధారాలు లేని రూ. 1, 14, 050ల నగదు సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎవరు అధిక మొత్తంలో డబ్బులు, మద్యం రవాణా చేయవద్దని కోరారు. అలాగే ఎన్నికల ప్రచారంలో గొడవలకు తావివ్వకుండా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తా

## బిఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్



సదాశివపేట, నవంబర్ 09, మనం న్యూస్ః అన్ని వర్గాల సంక్షేమానికి, వారి అభివృద్ధికి కృషి చేస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గం నుండి అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగుతున్న చింత ప్రభాకర్ గురువారం సదాశివపేట మండల పరిధిలోని కంబాలపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసేతత్వం తనలో లేదని, తాను ధర్మబద్ధమైన పాలన కోసం పోరాడేవాడిననే విషయం ప్రజలకు స్పష్టంగా తెలుసన్నారు. తన సిద్ధాంతాన్ని వదలనని, పూటకో మాట రోజుకో వేషం వేసే విధానం తనది కాదన్నారు. అన్ని వర్గాల వారి ప్రజా సంక్షేమంలో న్యాం జరిగేలా చూస్తానన్నారు. ఉద్యమ పార్టీ అయిన బిఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యమన్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలవకపోయినా సంగారెడ్డి అభివృద్ధిని తారాస్థాయికి తీసుకువెళ్లానని గుర్తు చేశారు. ప్రజలు ఐదేళ్లపాటు ప్రజా క్షేత్రంలో తాను చేసిన సేవకు ప్రస్తుతం బ్రహ్మరథం పడుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. నవంబర్ 30 వరకు మరింత రెట్టింపుతో ప్రతిపక్షాలు కోలుకోకుండా బిఆర్ఎస్ కార్యకర్తలు సంచలమైన భారీ విజయాన్ని కేసీఆర్‌కు అందిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ ఉపాధ్యక్షులు చింత గోపాల్, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బేగరి సుధాకర్, మండ ల సీనియర్ నాయకులు యాదగౌడ్, మాజీ సర్పంచ్ ఇందూరి రాములు, మధు, ఉప సర్పంచ్ జానీమియా, అంజిరెడ్డి, సోమశేఖర్, జంగయ్య గౌడ్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.



# పట్టణాలకు ధీటుగా గ్రామాల అభివృద్ధి

## సర్పంచ్ సునంద

సదాశివపేట, నవంబర్ 09, మనం న్యూస్ః పట్టణాలకు ధీటుగా గ్రామాలు అభివృద్ధి చెందాయని సర్పంచ్ నాగరిగారి సునంద అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎంకేపల్లి గ్రామంలో సర్పంచ్ సునంద, బిఆర్ఎస్ యువ నాయకులు శేఖర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాలు పట్టణాలకు ధీటుగా అభివృద్ధి చెందాయంటే అది కేవలం కేసీఆర్ ప్రభుత్వం వల్లే సాధ్యమైందన్నారు. ఒకప్పుడు వ్యవసాయమే దండగ అనుకున్న రైతులు ఇప్పుడు మాత్రం వ్యవసాయమే పండగ అనే మార్పు కేసీఆర్‌తోనే రుజువైందన్నారు. గ్రామాల్లో రోడ్లు, మురికి కాలువలు నిర్మించి గ్రామాల అభివృద్ధికి కృషి చేసారన్నారు. కావున ప్రజలంతా ఈసారి సంగారెడ్డి అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు ముదిరాజ్, అప్సర్ షబ్బీర్, వార్డు మెంబర్లు ప్రభు, రవి, ఫిరోజ్, యాదుల్ల, మహీం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపి నుండి ఇద్దరు అభ్యర్థుల నామినేషన్ దాఖలు




సంగారెడ్డి, నవంబర్ 09, మనం న్యూస్ః సంగారెడ్డి నియోజకవర్గ బీజేపి అభ్యర్థులుగా ఇద్దరు నామినేషన్‌లను రిటర్నింగ్ అధికారికి గురువారం సమర్పించారు. పార్టీ అభ్యర్థులుగా పులిమామిడి రాజుతోపాటు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే తరుపున రిషిక నామినేషన్‌లు ఇచ్చారు. పార్టీ అధికారికంగా ఇప్పటి వరకు ఎవరి పేరును ప్రకటించలేదు. వీరిద్దరిలో పార్టీ బి ఫామ్ ఎవరికి వస్తుందోనని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైయం జిల్లా అధ్యక్షులు పవన్ ముదిరాజ్, నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రేమను గుండెల్లో పెట్టుకుంటా

## -సిద్దిపేటతో నాకు ఆత్మీయ అనుబంధం

## -మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, నవంబర్ 09, మనం న్యూస్ ప్రతినిధిః సిద్దిపేట ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, వారితో నాకు ఆత్మీయ అనుబంధం ఉందని మంత్రి హరీష్‌రావు అన్నారు. గురువారం మంత్రి హరీష్‌రావుకు మద్దతుగా వికాస తరంగిణి, సిద్దిపేట పట్టణ ఎస్సీ సంఘం సంపూర్ణ మద్దతును ప్రకటిం





చారు. బతుకమ్మ బోనాలతో, ఆటపాటలతో భారీ ర్యాలీ నిర్వహించి ఎన్నికల్లో తోడుగా ఉంటామని మాదిగ సంఘం సభ్యులు హరీష్‌రావును కలిసి పత్రాన్ని పరిశీలించారు. ఏకాదశి రోజున ఎనలేని ప్రేమను చూపించిన మీ అభిమానం మరిచిపోలేనిదని మద్దతు తెలిపిన వికాస తరంగిణి సభ్యులకు మంత్రి హరీష్‌రావు తెలిపారు. మంత్రి హరీష్‌రావు సమక్షంలో ప్రజాసంఘాల నాయకులు, ఆర్యవైశ్య మహిళలు, పుల్లూరు గ్రామానికి చెందిన బీజేవైయం నాయకులు బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. జనశక్తి నేత వంగల సంతోష్ తన ఉద్యమ అనుచరులతో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు.



## కాంగ్రెస్‌కు అధికారమిచ్చి మోసపోవద్దు

### బిఆర్‌ఎస్ మెదక్ అభ్యర్థి పద్మ దేవేందర్‌రెడ్డి



పాపన్నపేట, నవంబర్ 09, మనం న్యూస్ః పోరాడి సాధించుకున్న తెలంగాణను కాంగ్రెస్ చేతిలో పెట్టి మోసపోవద్దని మెదక్ బిఆర్‌ఎస్ అభ్యర్థి పద్మ దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పాపన్నపేట మండల పరిధిలోని రామతీర్థం, ముద్దాపురం, మొదలకుంట తండా, అమ్రియా తండా, కొత్త లింగాయిపల్లి, పాత లింగాయిపల్లి, చీకోడు, కొంపల్లి తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో తెలంగాణను పెట్టి మోసపోవద్దని, తెలంగాణను అభివృద్ధి బాటలో నడిపిస్తున్న సీఎం కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేసి రుణం తీర్చుకోవాలన్నారు. మైనంపల్లి ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాలు మెదక్ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక గ్రామాలన్నీ అభివృద్ధి చెందాయని, తండాలను గ్రామపంచాయతీలుగా చేసుకున్నామన్నారు. మరోసారి బిఆర్‌ఎస్ పార్టీని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా గిరిజన తండాలలో ఆమె సేవాలాల్ జగదాంబ మాతలను కొలిచి, గిరిజన సాంప్రదాయ నృత్యంలో పాల్గొని ఆడిపాడారు. పార్టీ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, మండల నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ గెలిస్తే గుంట భూమి మిగలదు

### బీజేపి మెదక్ అభ్యర్థి పంజా విజయ్



పాపన్నపేట, నవంబర్ 09, మనం న్యూస్ః ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను సీఎం కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారని, మరోసారి అధికారమిస్తే తెలంగాణలో గుంట భూమి లేకుండా అమ్మేసి పరిపాలన కొనసాగిస్తాడని పంజా విజయ్ విమర్శించారు. గురువారం ఆయన పాపన్నపేట మండల పరిధిలోని కొంపల్లి, చీకోడు, కొత్త లింగాయిపల్లి, పాత లింగాయిపల్లి, అమ్రియా తండా, కందిపల్లి, మల్లంపేల, రామతీర్థం, ముద్దాపురం, తమ్మాయిపల్లి తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కొంపల్లి, చీకోడు గ్రామాల్లో ఆయనకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు బిఆర్‌ఎస్‌కు అధికారమిస్తే కల్వకుంట్ల కుటుంబమే లబ్ధి పొందిందని, నిరుద్యోగులు, పేదల పరిస్థితి మరీ దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధనిక తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన కేసీఆర్‌కు మరోసారి అధికారమిస్తే ఉన్న భూములు అమ్మేస్తారని, భవిష్యత్తులో పేదలకు పంచడానికి గుంట భూమి లేకుండా చేస్తాడని విమర్శించారు. నరేంద్రమోదీ పథకాలు దేశానికి రేపటి భవిష్యత్తు తరాలకు ఆదర్శమన్నారు. ఆయన చేపట్టిన పథకాలే బీజేపి పార్టీని దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి బసవలింగం స్వామి ఆయనను సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట బీజేపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్, పార్టీ మండల అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్, పార్టీ మండల అధ్యక్షులు వడ్ల సంతోష్‌చారి, మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, బీజేవైయం జిల్లా ఉపాధ్యక్షులు నరేష్ కుమార్, నాయకులు ఆకుల సుధాకర్, బొక్కల భాగేష్, లక్ష్మణ్, ప్రకాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## బిఎస్పీ పార్టీ నుండి బి ఫామ్ అందుకున్న ప్రవీణ్‌కుమార్ కుర్మా

సంగారెడ్డి, నవంబర్ 09, మనం న్యూస్ః హైదరాబాద్ బిఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో సంగారెడ్డి నియోజకవర్గం నుండి ప్రవీణ్‌కుమార్ కుర్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు దయానంద్‌రావు, పార్టీ జనరల్ సెక్రటరీ విజయ్ ఆర్య చేతుల మీదుగా బి ఫామ్ అందుకున్నారు. ఈ సందర్భంగా బిఎస్పీ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్ కుర్మా మాట్లాడుతూ బిఎస్పీ పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా బి ఫామ్ అందుకోవడం చాలా సంతోషకరమన్నారు. బిఎస్పీ ద్వారా ప్రజాసేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించి తనను వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తానన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహసీల్దార్



నిజాంపేట, నవంబర్ 09, మనం న్యూస్ః నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజుపల్లి గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని గురువారం మండల తహసీల్దార్ సురేష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. తేమశాతం 17 కంటే తక్కువ ఉండేలా చూడాలని రైతులకు సూచించారు. ధాన్యం కొనుగోలు అయిన వెంటనే సంబంధిత ధృవపత్రాలు కొనుగోలు ప్రతినిధికి ఇవ్వాలని సూచించారు.

## బిఆర్‌ఎస్ అభ్యర్థిగా చింత ప్రభాకర్ నామినేషన్ దాఖలు



సంగారెడ్డి, నవంబర్ 09, మనం న్యూస్ః సంగారెడ్డి అసెంబ్లీ స్థానానికి బిఆర్‌ఎస్ అభ్యర్థిగా చింతా ప్రభాకర్ గురువారం రిటర్నింగ్ అధికారి రవీంద్రరెడ్డికి నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా సదాశివపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో చింతా ప్రభాకర్ నామినేషన్ పత్రాలను అయ్యప్ప స్వామి వద్ద ఉంచి ఆలయ అయ్యప్ప గురు స్వాములు సుధాకర్ గురుస్వామి, నాయుడు గురుస్వామి, రవి గురుస్వామి, సోము గురుస్వాముల ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నామినేషన్ దాఖలు చేసి ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి ప్రజలు ఆశీర్వదిస్తే సేవకుడిగా పని చేస్తానన్నారు. బిఆర్‌ఎస అభ్యర్థి చింతా ప్రభాకర్ నామినేషన్‌కు రూ. 10 వేల చెక్కును రిటైర్డ్ హెడ్ మాస్టర్ ఎర్రోళ్ల రాములు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతా ప్రభాకర్ ఎన్నికల్లో గెలిచి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ విజయలక్ష్మి, డిసిసిబి వైస్ ఛైర్మన్ మాణిక్యం, సిడిసి ఛైర్మన్ బుచ్చిరెడ్డి, మాజీ ఏఎంసి వైస్ ఛైర్మన్ ఎర్రోళ్ల చిన్నవారి కుటుంబ సభ్యులు, మాజీ సిడిసి ఛైర్మన్ విజేందర్‌రెడ్డి, ఎంపిపి సరళ పుల్లారెడ్డి, జెడ్పీటిసి కొండల్‌రెడ్డి, ఆత్మకూరు నగేష్, ఆర్. వెంకటేశ్వర్లు, నర్సింలు పాల్గొన్నారు.



## టపాకాయల దుకాణాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

### -ఎస్పీ రూపేష్



సంగారెడ్డి, నవంబర్ 09, మనం న్యూస్‌: దీపావళి పండుగ సందర్భంగా టపాకాయల దుకాణాదారులు తప్పకుండా పోలీస్ అనుమతి తీసుకోవాలని జిల్లా ఎస్పీ రూపేష్ అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలికంగా టపాకాయల దుకాణాలు ఏర్పాటు చేసేవారు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అధికారుల నుండి అనుమతి తీసుకోవాలని, అందుకు సబ్‌డివిజన్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. దుకాణదారులు ఎవరైనా సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా దుకాణాలు నెలకొల్పితే వారిపై ఎక్స్‌ప్లోసివ్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దుకాణాలు ఏర్పాటు చేసేవారు పోలీసులు సూచించిన సూచనలు తప్పక పాటించాలని, లేనిపక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

### స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

### జనరల్ అబ్జర్వర్‌లు పవన్‌కుమార్, దీపక్ సింగ్లా




సంగారెడ్డి, నవంబర్ 09, మనం న్యూస్‌: ఓటర్లు ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జనరల్ అబ్జర్వర్లు పవన్‌కుమార్, దీపక్ సింగ్లాలు అన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ, పరిశీలనకు ఎన్నికల కమీషన్ జహీరాబాద్, సంగారెడ్డి నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్లుగా కేటాయించిన పవన్‌కుమార్, నారాయణఖేడ్, ఆందోల్ అసెంబ్లీ స్థానాలకు కేటాయించిన దీపక్ సింగ్లాలు గురువారం జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ఎన్నికల అధికారి, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేందుకు అధికారులు తమ విధులు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. శాంతిభద్రతల విషయమై అప్రమత్తంగా ఉంటూ పూర్తిస్థాయి భద్రతచర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా నగదు, మద్యం, వస్తువుల పంపిణీపై దృష్టి సారించాలన్నారు. కంట్రోల్‌రూమ్‌కు వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, పిడబ్ల్యూడి ఓటర్లు, సీనియర్ సిటిజెన్‌లు ఓటుహక్కు వినియోగించుకునేలా చైతన్యపరచాలని సూచించారు. గత ఎన్నికల్లో పోలిగ్ శాతం బాగుందని, ఎన్నికల నిర్వహణకు జిల్లాలో చేపట్టిన ఏర్పాట్లు, పోలింగ్ శాతం మరింత పెరిగేందుకు తీసుకుంటున్న చర్యలు, ఎన్నికల విధులకు కేటాయించిన బృందాలు, ఓడల్ అధికారుల పనితీరు తదితర అంశాలపై వివరణ బాగుందని కితాబిచ్చారు. ఇప్పటి వరకు సీజ్ చేసిన మద్యం, నగదు తదితర వాటి వివరాలు వివరించారు. జిల్లా ఎస్పీ రూపేష్ ఎన్నికలకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు, జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు, సీజర్స్ వంటి వాటిని వివరించారు. ఎంసిఎంసి, సోషల్ మీడియా సెల్, ఎంసిసి, ఈఈఎంసిసి, సీ విజిల్ విభాగాలను వారు పరిశీలించారు. వారి వెంట జిల్లా కలెక్టర్ డా. శరత్, ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, అడిషనల్ ఎస్పీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపిఎస్ విధానం అమలు చేయాలి

### టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్



జగదేవ్‌పూర్, నవంబర్ 09, మనం న్యూస్‌: ప్రభుత్వం వెంటనే నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిఖార్జున్ డిమాండ్ చేశారు. గురువారం జగదేవ్‌పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు, సమస్యల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, పెండింగ్ డిఏలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నేతి శంకర్, ప్రధాన కార్యదర్శి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## టెన్నిస్ వాలీబాల్‌లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



గజ్వేల్, నవంబర్ 09, మనం న్యూస్‌: దుబ్బాక మండలం ఆకారం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన అండర్ 14, అండర్ 17 టెన్నిస్ వాలీబాల్ క్రీడల్లో అండర్ 14 విభాగం నుండి మోడల్ స్కూల్‌కు చెందిన బాలికలు ప్రథమస్థానం, అండర్ 17 విభాగంలో బాలికలు ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ స్లీవరాజు తెలిపారు. విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని ఆయన వారిని అభినందించారు.

## కేసీఆర్‌కు మద్ధతుగా ఎస్సీ మాదిగ సంఘం తీర్మానం



గజ్వేల్, నవంబర్ 09, మనం న్యూస్‌: గజ్వేల్ బిఆర్ఎస్ అభ్యర్థి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పట్ల వచ్చే ఎన్నికల్లో గెలిపించేందుకు మద్ధతుగా ఆర్ అండ్ ఆర్ ఎర్రవల్లి గ్రామ కాలనీ ఎస్సీ మాదిగ సంఘం సోదరులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ మేరకు తీర్మానపత్రాన్ని ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డికి గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో ఇస్తారి చిన్నమల్లయ్య, ఐలయ్య, లక్ష్మణ్, లింగం, ఎల్లయ్య, రాజు, శివయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కనిపించడం లేదా

### -రఘునందన్ ఉంటే అసెంబ్లీలో కేసీఆర్‌కు భయం

### -నియోజకవర్గంలో రోడ్లు బాగుపడ్డాయి

### -బీజేపి దుబ్బాక అభ్యర్థి రఘునందన్‌రావు



దౌల్తాబాద్, నవంబర్ 09, మనం న్యూస్‌: ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత అసెంబ్లీలో మొట్టమొదటిసారిగా రేషన్ కార్డుల గురించి మాట్లాడి ప్రతి గ్రామంలో కొంతమేర రేషన్ కార్డులు వచ్చాయంటే అది దుబ్బాక ఎమ్మెల్యేగా తన ప్రతిఫలమని బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి, దొమ్మాట, ముబారస్‌పూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపి అధికారంలోకి రాగానే ముదిరాజ్ బిడ్డను ముఖ్యమంత్రి చేస్తామని ప్రధాని మోదీ ప్రకటించారన్నారు. ఎందరో అమరుల త్యాగఫలమే తెలంగాణ అని, కానీ అది కల్వకుంట్ల కుటుంబానికి అంకితమైంది తప్ప ప్రజలు అభివృద్ధి చెందలేదన్నారు. బీజేపి ఎమ్మెల్యే గెలిస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని హరీష్‌రావు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రతి దళిత కుటుంబాలకు రూ. 10 లక్షలు ఇస్తామని చెప్పి ఆ పథకం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని, రైతులకు రుణమాఫీ కూడా చేయకుండా ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తుందన్నారు. రఘునందన్‌రావు గెలిచిన నాటి నుండి నియోజకవర్గంలో రోడ్లన్నీ బాగు చేశామని, అభివృద్ధి కాలేదని మాట్లాడుతున్న నాయకులు వారు వెళ్లే రోడ్లు ఒకసారి చూడాలన్నారు. రఘునందన్‌రావు ఉంటే అసెంబ్లీలో కేసీఆర్‌కు భయమని, ఎందుకంటే తానడిగేవన్నీ ప్రజాక్షేత్రంలో ప్రజలకు ప్రభుత్వం నుండి అందాల్సినవే అడుగుతానని, వాటిని ఇవ్వలేకపోతానని ఆయన భయమన్నారు. కావున ప్రజలు ఈసారి ఎన్నికల్లో బీజేపి పార్టీ కమలం గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో పూర్తిస్థాయి అవకాశం ఇవ్వాలని, దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ముబారస్‌పూర్‌లో వివిధ పార్టీల నుండి భారీగా కార్యకర్తలు బీజేపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కిషన్, ఉపాధ్యక్షులు గడ్డమీద స్వామి, కోనాయిపల్లి సర్పంచ్ సురేందర్‌రెడ్డి, బీజేపి సీనియర్ నాయకులు కుమ్మరి నర్సింలు, ప్రసాద్‌రావు, రంజిత్ గౌడ్, భూపాల్‌రెడ్డి, రామస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్‌కు మరోసారి అధికారమిస్తే అంతా అమ్మేస్తాడు

### బిఆర్ఎస్‌ది అహంకారపూరిత పాలన

### బీజేపి అభ్యర్థులు గెలిస్తే సంక్షేమ పథకాలు ఆగవు

### బీజేపి నాయకులు ప్రసాద్‌రావు, గాడిపల్లి భాస్కర్

గజ్వేల్, నవంబర్ 09, మనం న్యూస్‌: కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రెండుమార్లు అధికారమిచ్చినందుకే ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా సీఎం కేసీఆర్ మార్చాడని, మరోసారి అధికారమిస్తే రాష్ట్రంలోని భూములన్నీ అమ్మేసి రాష్ట్రాన్నే అమ్మేసే స్థితికి తీసుకువస్తాడని బీజేపి నాయకులు కప్పర ప్రసాద్‌రావు, గాడిపల్లి భాస్కర్‌లు ఆరోపించారు. గురువారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లడుతూ 2004 నుండి నేటి వరకు నాలుగు దఫాలుగా వంటేరు ప్రతాప్‌రెడ్డిని ప్రజలు తిరస్కరించారని, ఇప్పుడు అధికార పార్టీలో చేరి ఆయన ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మండిపడ్డారు. మర్కుక్ మండలంలో ఇంటింటి ప్రచారంలో ప్రతి ఒక్కరు ఈటలకే తమ ఓటు అని ముక్తకంఠంతో చెప్తున్నారని, ఓటు వేయకపోతే నీళ్లు, బిసిబంధు, పెన్షన్ వంటి సౌకర్యాలు ఇవ్వమని బిఆర్ఎస్ నాయకులు బెదిరించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రభుత్వ భూములను సీఎం కేసీఆర్ అమ్మకాలకు పెట్టి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి భూములమ్మి రాష్ట్రాన్ని నడిపిస్తున్నాడని, ప్రజలు మరోసారి కేసీఆర్‌కు అధికారమిస్తే తెలంగాణ రాష్ట్రాన్నే అమ్మేసే స్థాయికి తీసుకువస్తాడని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలన, అహంకారపూరిత పాలన చేస్తుందని, అది పోవాలంటే ఈటల రాజేందర్ గెలుపొందాలన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక గజ్వేల్‌లో ఐదువేల ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటికీ ఏ ఒక్కరికి ఇల్లు ఇవ్వలేదని, ఏం మొహం పెట్టుకొని గజ్వేల్‌లో ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. హుజురాబాద్‌లో చేసినసేవతోనే ఉప ఎన్నికల్లో అక్కడి ప్రజలు ఈటలను గెలిపించుకున్నారని, అదే ఫలితం ఇప్పుడు గజ్వేల్‌లోనూ పునరావృతం అవుతుందన్నారు. మనికొండ కాంతారావు మేము గత ముప్పై ఏళ్లుగా శిష్యులమేనని, కేసీఆర్ నామాట వినడం లేదు, మీరు వెళ్లి ఈటలతో కలిసి పార్టీలో చేరి ఈటల గెలుపుకు కృషి చేయండి అని చెప్పారని, అలాంటి వ్యక్తి నేడు కేసీఆర్ నామినేషన్‌లో పాల్గొనడం బాధాకరమని, ఆయనకు ఎంతోకొంత లాభం జరిగింది కాబట్టే నేడు ఇలా చేశాడని మండిపడ్డారు. గజ్వేల్ 150 పడకల ప్రభుత్వాసుపత్రిలో సిద్దిపేటకు చెందిన సిబ్బందిని పెట్టుకున్నారని, 40 ఏళ్ల నుండి దరఖాస్తు చేసుకుంటున్న వారికి ఉద్యోగాలు కల్పించలేదన్నారు. దుబ్బాకలో తెరాసపై రెబల్‌గా పోటీ చేసిన వ్యక్తిని కేసీఆర్ తన పక్కన పెట్టుకొనినామినేషన్ వేశారని, ఆయనను పార్టీ ఎందుకు సస్పెండ్ చేయలేదో చెప్పాలన్నారు. ప్రజలను నిర్బంధించి ఇద్దరు ద్రోహులతో కలిసి కేసీఆర్ నామినేషన్ వేశాడని, ఈటల రాజేందర్ ప్రజల మధ్యన ప్రజలతో కలిసి నామినేషన్ వేశాడని, ఎవరి పాలన కావాలో ప్రజలే తేల్చుకుంటారన్నారు. హుజురాబాద్, దుబ్బాకలో బీజేపి అభ్యర్థులు గెలిస్తే సంక్షేమ పథకాలు ఆగలేదని, గజ్వేల్‌లో కేసీఆర్‌పై ఈటల గెలిస్తే రాష్ట్రంలో ఈటల రాజేందర్‌ను సీఎం చేస్తానని మోదీ ప్రకటించారన్నారు. హరీష్‌రావు మానసిక పరిస్థితి బాగాలేక ఇష్టంవచ్చినట్లు ఆరోపణలు చేస్తున్నాడని విమర్శించారు. ప్రతాప్‌రెడ్డి ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీ ఓడిపోతుందని, నాడు టిడిపి వంతు, ఇప్పుడు బిఆర్ఎస్ వంతు అన్నారు.

# అబద్ధం నా డిక్షనరీలోనే లేదు

**-హరీష్‌రావు మతి తప్పి మాట్లాడుతున్నాడు**

**-చిట్టాపూర్‌ను దత్తత తీసుకున్న మంత్రి పట్టించుకోలేదు**

**-అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలి**

**-బీజేపి దుబ్బాక అభ్యర్థి రఘునందన్‌రావు**

దుబ్బాక, నవంబర్ 09, మనం న్యూస్‌: అబద్ధం అనే మాట నా డిక్షనరీలోనే లేదని, చిట్టాపూర్ గ్రామాన్ని దత్తత తీసుకున్న మంత్రి హరీష్‌రావు ఏనాడూ ఇక్కడి ప్రజల సమస్యలు తెలుసుకున్న పాపాన పోలేదని దుబ్బాక బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు ఆరోపించారు. గురువారం అక్బర్‌పేట భూంపల్లి మండలం చిట్టాపూర్, దుబ్బాక మండలం హబ్సిపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత రామలింగారెడ్డి హయాంలో కాని అభివృద్ధి పనులు 2020 ఉప ఎన్నికల అనంతరం తన హయాంలోనే చేశానని, చిట్టాపూర్ నుండి చౌదర్‌పల్లి వరకు రోడ్డు నిర్మాణం కూడా చేయడం జరిగిందన్నారు. మంత్రి చిట్టాపూర్ గ్రామ కుల సంఘాలకు ఇచిచన హామీ నెరవేర్చలేని, ఇక్కడి ప్రజల ఓట్లు అడిగే ముందు ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. దుబ్బాకలో సిద్దిపేటోళ్ల పెత్తనం చెల్లదని, సిద్దిపేటకు నేషనల్ హైవే, రైలు తెచ్చింది, ఇచ్చింది ఎవరో తెలుసుకొని మాట్లాడాలని, మంత్రి హరీష్‌రావు మతి తప్పి మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. అభివృద్ధిపై అవసరమైతే చర్చకు తాను సిద్ధమని, దమ్ముంటే సిద్దిపేట అంబేద్కర్ చౌరస్తాలో రేపు 11 గంటలకు రావాలని సవాల్ విసిరారు. నేనెంత ప్రశాంతంగా ఉంటే అంత మంచిదని, దుబ్బాకలో మంటలు పెడితే మాత్రం చూస్తూ ఊరుకోనని, దుబ్బాక ప్రజల జోలికి వచ్చి ఘర్షణ వాతావరణం ఏర్పాటు చేయాలని చూస్తే తగిన గుణపాఠం చెప్తామన హెచ్చరించారు. హరీష్‌రావుతోపాటు బిఆర్‌ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని, లేదంటే ఈసారి ఎన్నికల్లో ప్రజలే ఓటుతో బీజేపిని గెలిపించి బిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్తారన్నారు.





## ప్రభుత్వ ఉద్యోగులకు డిఏలు ప్రకటించాలి

**ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపల్లి రంగారావు**



తొగుట, నవంబర్ 09, మనం న్యూస్‌: ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన డిఏలను వెంటనే ప్రకటించాలని ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపల్లి రంగారావు డిమాండ్ చేశారు. గురువారం ఎస్టియు సభ్యత్వ నమోదులో భాగంగా మండలంలోని పలు పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేపట్టారు.ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లతో కూడిన బదిలీలు కావాలన్నారు. అంతేకాకుండా పండిట్, పిఈటి పోస్టులు అప్‌గ్రేడ్ చేసి న్యాయబద్ధమైన సమస్యను పరిష్కరించాలన్నారు. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మ్యాడ శ్రీదర్, మండల అధ్యక్షులు ఉపేందర్, రాంచంద్రం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కొత్త ప్రభాకర్‌రెడ్డి నామినేషన్‌కు తరలిన నాయకులు



దౌల్తాబాద్, నవంబర్ 09, మనం న్యూస్‌: దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి నామినేషన్‌కు మండల వ్యాప్తంగా భారీగా నాయకులు, కార్యకర్తలు బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు రాగానే మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టే నాయకులను ప్రజలు నమ్మరన్నారు. దుబ్బాకలో గెలిచేది ప్రభాకర్‌రెడ్డి అని వారు తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జెడ్పిటిసి, సర్పంచ్లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటిక, డంపుయార్డు స్క్రాప్ అమ్మకానికి పెట్టారు

**-తుక్కాపూర్ ఉప సర్పంచ్ లింగాల శ్రీలత స్వామి**



తొగుట, నవంబర్ 09, మనం న్యూస్‌: తుక్కాపూర్ గ్రామంలో నిర్మించిన స్మశాన వాటిక, డంప్‌యార్డులను గత నాలుగు నెలల క్రితం గ్రామస్తులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కేఎన్‌ఆర్ కంపెనీ అదనపు సబ్ స్టేషన్ కోసం కూలగొట్టగా గ్రామస్తులు ఆందోళనకు దిగి నిరసన తెలపడంతో స్పందించి పునర్నిర్మాణం చేపడుతామని చెప్పి నేటికీ నిర్మించకపోవడం బాధాకరమని ఉప సర్పంచ్ శ్రీలత స్వామి అన్నారు. అంతేకాకుండా స్మశాన వాటిక స్క్రాప్ అమ్ముకోవడానికి ప్రజాప్రతినిధులు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. డంప్‌ను నాలుగు నెలల క్రితం ప్రాజెక్టు పరిధిలోని మెగా కంపెనీ, కేఎన్‌ఆర్ కంపెనీ వారు వారి స్వార్థం కోసం అనుమతి లేకుండా తొలగించారని, గ్రామస్తులు నాలుగు రోజులు ధర్నా చేయడం వల్ల హామీ ఇవ్వడంతో స్మశానవాటిక, డంప్‌యార్డు నిర్మిస్తామని చెప్పి ఇప్పుడు ప్రస్తుత పాత స్థలంలోని వ్యర్థాలను తొలగించి వారి పరిధి మేరకు సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రయత్నిస్తున్నారని, దీనికి సహకరించిన వారెవరో గ్రామస్తులకు తెలుసన్నారు. స్మశానవాటిక, డంప్‌యార్డు తొలగించి వాటి సామాన్లు అమ్మకానికి పెట్టారని, దీన్ని గ్రామస్తులు గమనించాలన్నారు. మల్లన్నసాగర్‌లో ఉన్న భూములు కోల్పోయి గ్రామంలో ఎవరైనా చనిపోతే దహన సంస్కారణలకు స్థలం లేకుండాపోయిందని, గ్రామ ప్రజలకు రాబోయే రోజుల్లో ఆపద రావచ్చని, ఇప్పటికైనా గ్రామస్తులు వాటిని తిరిగి నిర్మించేలా పోరాడాలని, స్క్రాప్ అమ్ముకోవడానికి ప్రయత్నిస్తున్న వారికి శిక్ష పడేలా చేయాలని కోరారు.

## రైతులను పట్టించుకోని ప్రభుత్వాలను ఓడించడమే లక్ష్యం: రైతులు



కొండాపూర్, నవంబర్ 09, మనం న్యూస్‌: రైతులను పట్టించుకోని ప్రభుత్వాలకు ఈ ఎన్నికల్లో గుణపాఠం తప్పదు. తెల్లబంగారం నల్లగా వాడిపోయింది, రైతు గుండె పగిలిపోతుంది. తెచ్చిన అప్పులు ఎలా కట్టాలో దారి తెలియక ఆత్మహత్య శరణమంటున్నారు. ఈ సందర్భంగా కొండాపూర్ మండలంలో సుమారు 50 వేలకు పైచిలుకు పత్తి, వరిసాగు చేసుకుంటున్న రైతులకు అకాల వర్షాలతో రెండు పంటలు నష్టపోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులోడు ఇంటి ముందుకొస్తే ఏమవుతుందో అని తానే ఆత్మహత్య చేసుకొని చనిపోవాలని నిర్ణయం చేసుకుంటున్నారు. అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఏ కోషాణ భరోసా ఇవ్వడం లేదు. అంటే భారతదేశానికి రైతే వెన్నెముకన్న రాజకీయ పార్టీలకు నేడు రైతులు గుర్తుకు రావడం లేదా అని వేడుకుంటున్నారు. తాము పండించిన పంటలకు విలువ కనీస ధర లేనప్పుడు ఎందుకు తాము బతకాలని వారు ఆత్మహత్య చేసుకుంటున్నారు. అందుకే 'మనం' న్యూస్ పత్రిక విలేకరి వివిధ గ్రామాల్లో పంటలను పరిశీలించడం జరిగింది. సందట్లో సడేమియా అన్నట్లు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు కూడా వచ్చాయని ప్రభుత్వ అధికారులు కూడా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఏ ఒక్క అధికారి కూడా రైతులను పట్టించుకునే దాఖలాలు లేవు. ఈ ఎన్నికల్లో రైతులకు భరోసానిచ్చే పార్టీలకు ఓటు వేస్తామని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించుకోవాలని, రైతుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదని, గిట్టుబాటు ధర కల్పించాలని వారు కోరారు.

## అన్ని గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తా

**-జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి**



చేర్యాల, నవంబర్ 09, మనం న్యూస్‌: జనగామ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తానని, కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటిలో చేరుతున్నాయని జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం ముత్యాల కడవేర్గు, పోతిరెడ్డిపల్లె, రాజుపేట, నాగపురి, శభాష్‌గూడెం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ఏదో చిన్న సమస్యలున్నాయని, ఎన్నికలు కాగానే ప్రతి గ్రామంలోని సమస్యలు పరిష్కరిస్తానని, పెన్షన్‌లు మంజూరు చేయిస్తానన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేస్తానన్నారు. కొంతమంది కాంగ్రెస్ వారు పార్టీలు మారుతూ కల్లబొల్లి మాటలు చెప్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆప్కో ఛైర్మన్ మండల శ్రీరాములు, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, ముత్యాల సర్పంచ్ పెడతల ఎల్లారెడ్డి, మహిళా అధ్యక్షురాలు మీసా పార్వతి సత్యనారాయణ, కడవేర్గు సర్పంచ్ కొమ్ముల స్వప్న, ఎంపిటిసి గజరాజు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపి ఆద్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



తొగుట, నవంబర్ 09, మనం న్యూస్‌: తొగుట మండలంలో ఐకేపి ఆధ్వర్యంలో వెంకట్రావు పేట, లింగాపూర్, చందా పూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిసిలు, ఏఈఓలు, పంచా యతీ కార్యదర్శులు సిఏలు, మహిళా సంఘ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2203, కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ. 2183లు నిర్ణయించడం జరిగిందని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు.